# దుఃఖపడువారు ధన్యులు

*"దుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు" మత్తయి 5:4.*

## ఉపోద్ఘాతం

సంతోషంగా ఉండటం ఎలా అనే దానిని గూర్చి యేసు చేసిన బోధలతో ఈ ప్రపంచంలో ఉన్న తత్వవేత్తలు ఎల్లప్పుడూ ఏకీభవించరు. ఒకే సమయంలో ప్రజలు సంతోషంగాను ఉండ గలరు మరియు దుఃఖంగాను ఉండగలరు అని ఆలోచించటం సాధారణంగా అంగీకారయోగ్యం కాదు. ఈ ప్రతికూలమైన యేసు యొక్క బోధలు ఒక క్రైస్తవుని విశ్వాసానికి సవాళ్లు.

మత్తయి 5:3-12లో ఈ వైఖరులను మనం అభ్యాసం చేస్తుండగా మన మనస్సులో పెట్టుకోవాల్సిన మూడు "విశ్వాస సంగతులు" ఉన్నాయి. **మొదటిది**, యేసుక్రీస్తు ద్వారా లేదా యేసుక్రీస్తును బట్టి మనం సృష్టించబడ్డాం (కొలొస్స. 1:15-20). కాబట్టి, ఆయన మన సృష్టి పట్ల ఉన్న ఉద్దేశాన్ని ఎరిగియున్నాడు మరియు మన యొక్క అంతరంగ పురుషుడు /బాహ్యపురుషుడు యొక్క రూపకల్పనను ఎరిగి యున్నాడు (మత్తయి 6:30; యోహాను 2:24). **రెండవది** మన వ్యక్తిత్వం యొక్క ఆరోగ్యంపై మన సంతోషం ఆధారపడి వుంది (కొలొస్స. 3:12-14). మన ఉద్రేక వైఖరులు మన వ్యక్తిత్వ భాగములై వున్నాయి. **మూడవది**, యేసు బోధించిన ఈ వైఖరులు మానవాళి యొక్క ఆత్మీయ భాగాన్ని పాలించే దేవుని నియమాలైయున్నవి (యోహాను 14:6,7). మానవుని భౌతిక భాగాన్ని మరియు సృష్టించబడిన ఇతర వస్తువులను పాలించుటకు దేవుడు ప్రకృతి నియమాలను వృద్ధిపరిచాడు. ప్రకృతి నియమాలను నేర్పించుటకు గొప్ప విశ్వవిద్యాల యాలు ఉన్నాయి. యేసు యొక్క జీవ నియమాల కోసం ఆస్తికులు చూపించే ఆసక్తి కంటే దేవుని ప్రకృతి నియమాల కోసం నాస్తికులు మరింత శ్రద్ధను, గౌరవాన్ని కనుపరుస్తున్నారు (లూకా 16:8).

ఈ మూడు విషయాలను మనం ఒప్పుకొని వాటిని విశ్వసించినప్పుడు, వీటికి "సాధకము చేయబడు విశ్వాస" పరీక్షను మనం జోడించిన తర్వాత యేసు బోధలను మనం అంగీకరించకుండా ఉండము. మనం వాటిని ప్రయత్నించాలని కోరుకుంటాం. యేసు వాగ్దానం చేసిన సంతోషం మరియు బహుమానాలను మనం పొందుకోబోతు న్నప్పటికిని -సంతోషకరమైన ఒక జీవితాన్ని దూరం చేసే భయం, కోపం వంటి ఇతర వైఖరులను కూడా మనం అర్థం చేసుకోవాలి. మనం సంతోషంగా ఉండాలనుకుంటే మనకు నిజంగా వేరొక అవకాశం లేదు.

## పాఠం

మనం ఒప్పింపబడిన తర్వాత సంతోషంగా ఉండే నిమిత్తం దుఃఖపడు వైఖరిని మనం వృద్ధిచేసుకోవాల్సిన అవసరత ఉంది, దేని కోసం లేదా ఎవరి కోసం మనం దుఃఖించాలి అనేది మనకు తర్వాత వచ్చే ప్రశ్న? యేసు మనకు మాదిరి:

*"యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును నీ యొద్దకు పంపబడిన వారిని రాళ్లతో కొట్టుచును ఉండుదానా, కోడి తన పిల్లలను రెక్కల క్రిందికేలాగు చేర్చుకొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లకపోతిరి." మత్తయి 23:37.*

యెరూషలేములో ఉన్న ప్రజల స్థితికై యేసు దుఃఖించాడు. మన వాక్య భాగంలో ఉన్న "దుఃఖము" అనే పదం యొక్క నిర్వచనాన్ని అర్థం చేసుకోవడానికి "చేర్చుకొన వలెననియుంటిని" అనే మాటపై దృష్టి పెట్టాలి. ఇది మానవాళి యొక్క స్థితికి సంబంధించినది. ఇది ఒక వ్యక్తి ఈ విధంగా ఉండాలని నిర్ణయించేది కాదు. "అవును, ఇప్పుడు నేను దుఃఖించే వ్యక్తిగా ఉండాలని నాకు తెలుసు" అని ఊరికే మనం చెప్పలేము. మానవాళి యొక్క స్థితి కొరకై దుఃఖించే ఒక క్రైస్తవునిగా మార్పు చెందే ఆత్మీయ అభివృద్ధి ప్రక్రియలోనికి ఒక వ్యక్తి ఎలా ప్రవేశిస్తాడు? యేసుక్రీస్తును గూర్చి అభ్యాసం చేయటాన్ని బట్టి మనం ప్రారంభిద్దాం.

"అంతరంగిక వ్యక్తిగత సమస్య" కలిగిన ప్రజల కొరకు యేసు దుఃఖించాడు. ప్రజల భౌతిక స్థితిని ఆయన పట్టించుకోలేదని దీని భావం కాదు. భౌతిక వేదనల నుండి ప్రజలను ఆయన తరచుగా విడిపించాడు. అయినా సరే, అట్టి అయోమయ పరిస్థితిలో ఉన్న ప్రజల్ని గూర్చి ఆయన దుఃఖించలేదు. వాస్తవానికి, బీదలు ఎల్లప్పుడును మనతో ఉంటారని ఆయన చెప్పాడు (యోహాను 12:8). వారికందరికి ఆయన ఆహారమిచ్చి, వారి భౌతిక రోగాల నుండి వారికి స్వస్థత ఇవ్వగలిగాడు; అయినా, ఇది వారికి సంతోషాన్ని ఇవ్వలేదు. దయ కలిగి ఆయన కొంతమందికి సహాయం చేసాడు, కాని ఆయన యొక్క దుఃఖపడే ఉద్రేక వైఖరి ఆయన్ని ఏం చేయటానికి నడిపించిందో ఆయన దానిని త్వరగా చేసాడు. ఆయనలో ఉన్న దుఃఖపడు ఉద్రేకం నశించిన దానిని వెదకి రక్షించేలా ఆయనను పురికొల్పింది (లూకా 19:10). తన తండ్రి చిత్తాన్ని నెరవేర్చుటకై ఆయన వచ్చాడు. తన తండ్రి కూడా దుఃఖపడు ఉద్రేకాన్ని కలిగియున్నాడు. దేవుడు ఈ వైఖరిని కలిగియున్నాడు గనుక పాపము మరియు మరణముల నుండి మానవాళిని విడిపించుటకై యేసును పంపించాడు.

క్రైస్తవులు కూడా దుఃఖించటం నేర్చుకోవచ్చు; అంటే ప్రేమింపబడని వారిని, సంతోషం లేని వారిని, ఒంటరిగా ఉన్నవారిని, అనారోగ్యంతో ఉన్నవారిని, నిరక్షరాసులైన వారిని, ఆకలిగొన్నవారిని, అమాయకులైన వారిని, పాపంలో పడిపోయినవారిని, విధవరాండ్రను మరియు అనాథలను గూర్చి పట్టించుకోవడం చేత దుఃఖపడవచ్చు. "ఇతర ప్రజల భారాలను పంచుకోవడం కోసం మన సమయాన్ని, శక్తిని ఖర్చుపెట్టాలని యేసుక్రీస్తు యొక్క ఉద్దేశమై వుందా?" మనమింతకు ముందే దుఃఖపడువారము కానట్లయితే, ఇది మనకు మరింత దుఃఖాన్ని కలిగించదా?

"ఇతరులకు మంచి చేయటాన్ని బట్టి మన స్వంత సమస్యలను మనం మరచిపోతాం" అని కొంతమంది అనవచ్చు. అంటే మనం ఓదార్పు పొందటానికి మార్గమిదే అని వారి యొక్క అర్థం

దీనిలో ఏదో కొంత సత్యం ఉంది; అయినా, ఇది మనం ఓదార్పును పొందాల్సిన అవసరతకై శాశ్వత పరిష్కారం కాదు. మన స్వంత సవాళ్ల కొరకు పరిష్కారం పొందుకోకుండా ఇతరుల సమస్యలను మనం పట్టించుకునేవారమైతే, అప్పుడు మనకు భంగపాటు మరియు చింత కలుగుతుంది. ఫలితంగా, సంతోషంతో కూడిన దుఃఖవైఖరిని మనం కలిగియుండటానికి శ్రమల సమయంలో మనం తప్పక ఓదార్పును పొందాలి. అందుకే, దుఃఖపడువారు ఓదార్చబడుదురు అని యేసు చెప్పాడు. ఇవన్నీ ఒక్కసారే జరిగేవి కావు. దుఃఖించటం మరియు ఓదార్చబడటం అనేవి ఒక దాని తర్వాత ఒకటిగా కొనసాగే ప్రక్రియ గలవి. సంతోషం లేని దుఃఖ వైఖరి కలిగియున్న వ్యక్తి ఓదార్చబడటం కష్టం. ఈ వ్యక్తి ఆత్మీయ శ్రమలో ప్రజలకు విలువైన వ్యక్తిగా ఉండడు. అపొస్తలుడైన పౌలు చెప్పినట్లుగా, “కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను” రోమా 12:8.

క్రైస్తవులు స్వంత శ్రమలను జయిస్తూనే ఇతరులకు కూడా సహాయం చేయగల బలాన్ని కలిగియుంటారు. బాగా పాతుకుపోయిన అనారోగ్యకరమైన ఉద్రేక వైఖరులను గూర్చి యేసు మాట్లాడుతున్నాడని దయచేసి గమనించండి. ఈ వైఖరులు జీవము అనే గుర్తును కోల్పోయిన వైఖరులు. క్రైస్తవులు మంచి సలహా ఇవ్వడం లేదా ఆహారాన్ని పెట్టడం కాదు కాని అంతకంటే ఎక్కువ ఇవ్వగలిగే శక్తిమంతులై యుండాలి. అంటే సాతాను యొక్క ఈ చీకటి లోకంలో ప్రజల స్థితికై మనం దుఃఖించే ప్రజలమై యుండాలి (ఎఫెసీ. 2:1-3).

వ్యక్తిత్వంలో ఈ ఉద్రేకం ఎక్కడ ప్రారంభమవుతుంది? మనం ఈ దుఃఖించే వైఖరితో జన్మించలేదు; అయిననూ, ఇది ఒకని జీవితంలో చాలా త్వరగా ప్రారంభమై వృద్ధి చెందగలదు. చిన్న వయస్సులో ఇతరుల కొరకు దయ లేకుండా ఉండే పిల్లలు ఎవరు? ఈ స్వాభావికమైన లక్షణం పిల్లల చేత వ్యక్తపరచబడుటకు అనుమతించబడితే, నిర్ణయం తీసుకునే లక్షణాలు పరిపక్వత చెందుచుండగా ఈ దుఃఖపడు వైఖరి కూడా వృద్ధి చెందుతుంది. దుఃఖపడు వైఖరి అనేది స్వాభావికంగా వచ్చిన లక్షణం కాదు కాని జాలిని కలిగియుండడమనేది స్వాభావికమైనది. జాలిపడడానికి ఉండే అక్కర అనేది స్నేహితుల కొరకైన మన స్వాభావిక అవసరతలో ఒక భాగమై యుండవచ్చు. దుఃఖపడు వైఖరి ఏ వ్యక్తి కావ్యక్తి వృద్ధి చేసుకునే వైఖరి.

తల్లిదండ్రుల చేత మరియు సమాజం చేత అదుపులో పెట్టబడిన పిల్లలు, చాలా సార్లు జాలిని వ్యక్తం చేయాలని ప్రయత్నించినప్పుడు తల్లిదండ్రులు మరియు సమాజ ప్రజలు అడ్డుపడుతున్నారు. సహాయ అవసరత కలిగిన ప్రజల వద్దకు వారిని వెళ్లకుండా అడ్డుకోవటం చేత వారు దీనిని చేస్తున్నారు. “సమస్యలు లేవు” అనే వాతావరణాన్ని వారు వృద్ధి చేస్తున్నారు. “చూడు, ఎవరూ ఏడవడం లేదు కనుక మనం సంతోషంగా ఉండాలి” అనే సందర్భాలను వృద్ధి చేయటానికి పెద్దలు ఇష్టపడ్డారు. సమస్య ఏమిటంటే ఈ రీతిగా వారి దయాగుణాలను అణచివేస్తున్నారు. పిల్లలు కూడా ఇతరులలో విచారాన్ని గుర్తించి సహాయం చేయాలని కోరతారు. వారిని చేయనివ్వండి! పిల్లలు చూసి నేర్చుకుంటారు. వారు మొట్ట మొదట చూసి నేర్చుకోగల మాదిరి వాళ్ళ తల్లిదండ్రులే. పిల్లల నిమిత్తం తల్లిదండ్రులు వాళ్ల దయా గుణాన్ని వ్యక్తపరచాల్సిన అవసరం ఉంది. ఇది దుఃఖపడు వైఖరికై నారుమడి (seed bed) గా మారగలదు. ప్రేమ (అగాపే) గల ప్రవర్తనగా అది మారి వృద్ధి చెందుతుంది.

“ఇప్పుడు, ఏడ్వవద్దు” అని ఎవరో ఒకరు చెప్పడం చిన్న పిల్లలు ఎన్ని సార్లు వినుంటారో కదా. పిల్లవాడు తన తోటి స్నేహితుల మధ్యలో నవ్వులపాలు కాకూడదని బహుశా ఇలా చెప్పవచ్చు - “ఇదిగో, పెద్దపిల్లలు ఏడవకూడదు” ఇలా చెప్పటంలో మంచి ఉద్దేశమే ఉండవచ్చు కాని ఫలితం మాత్రం బాగోదు. ఇలా సమయం గడుస్తుండగా, పిల్లలు తమ మనస్సులో, హృదయంలో మరియు మనస్సాక్షిలో పరిపక్వత చెందుతారు. స్వాభావికంగా వచ్చిన ఈ చక్కని దయాగుణం చాలా సార్లు లోపల అణగ ద్రొక్కబడి వుంటుంది, ఇంక అది ఏ మాత్రం వ్యక్తపరచబడదు. అది వ్యక్తపరచబడిన ప్రతీ సారి వారి వ్యక్తిత్వం యొక్క బలంగా కాకుండా బలహీనతగా దృష్టించ బడుతుంది.

ఒకని దయకలిగిన భావాలు వ్యక్తపరచబడటం సరియైనదేనా? “అవును మంచిదే, కాని ఏడుస్తూ బయటికి రావద్దు, మమ్మల్నందరిని తొందరపెడతావు” అని ఎవరైనా చెప్పవచ్చు. యేసు దయ కలిగిన భావాలను తనలో తాను ఉంచుకోలేదు. ఆయన దయాగుణం ఉప్పొంగినప్పుడు తన కన్నీళ్లను ఆయన దాచుకోలేదు (యోహాను 11:35). ఇక్కడే దుఃఖించు ఉద్రేకం ప్రారంభమవుతుంది. ఒక వ్యక్తి తన దయాగుణాన్ని వృద్ధి చెందనివ్వాల్సిన అవసరత ఉంది. ఇది ఒక ఆరోగ్యకరమైన అలవాటులో “చేయాలని కోరుకునే” ప్రవర్తన. ఆరోగ్యకరమైన అలవాటులో మూడు భాగాలున్నాయి: ఏం చేయాలి? ఎలా చేయలి? మరియు చేయటానికి కోరిక. ఈ వ్యక్తి నిర్ణయం తీసుకునే శక్తిలోను తీర్పు తీర్చే సామర్థ్యంలోను పరిపక్వత చెందినప్పుడు, ప్రజలు బాధపడు ప్రత్యేక సందర్భాల కొరకు దుఃఖించే ఉద్రేక వైఖరిని అతడు కలిగియుంటాడు. ఇది వారి వ్యక్తిత్వంలో ఒక భాగంగా మారినప్పుడు, క్రమంగా యేసు చేసినట్లుగా -ఈ ఉద్రేకం లోకమంతటి కొరకు దుఃఖించు వైఖరిగా వృద్ధి చెందుతుంది.

మొట్టమొదట తన స్వంత పాపముల అపరాధాన్ని బట్టి తన పాపపు స్థితి కొరకై ఒక క్రైస్తవుడు దుఃఖించియుండవచ్చు. అతడు తన క్రొత్త జన్మ అనుభవంలో ఓదార్చ బడతాడు. విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడటం అనే తన అనుభవంలో ఓదార్చబడటం కొనసాగుతుంది. వారు దేవునితో సమాధానాన్ని ఆనందిస్తారు. మరియు ఇతరుల పట్ల కూడా సమాధానాన్ని

ఆనందిస్తారు. వారి పక్షంగా ఇతరులు శ్రమననుభవించారు కాబట్టి వారు ఓదార్చబడుచున్నారు; కాబట్టి, యేసు కన్నీళ్లు విడిచిన అట్టి పరిస్థితి వలె, ప్రజల రక్షణ మరియు ఆదరణ కొరకు శ్రమ అనుభవించటానికి వారు సంతోషంగా ఉన్నారు (2 కొరింథీ. 1:3-7). వారు సంతోషంతో దుఃఖించే వారైయున్నారు.

"ఆత్మవిషయమై దీనత్వపు" వైఖరి సాధకము చేయబడు విశ్వాసంలో దాని మూలాన్ని కలిగియుంది. ప్రజలు విశ్వాస ద్వారము గుండా చక్కటి జీవిత దర్శనాన్ని చూస్తారు. యేసు బోధలలో వారు కలిగియున్న విశ్వాసంతో వారు సాధకము చేస్తారు. అది పని చేస్తుంది అని యేసు చెప్పాడు కాబట్టి అది ఫలవంతమవుతుంది. ఇతరుల ఆత్మీయ స్థితి కొరకై దుఃఖించు వైఖరి అనేది ప్రేమ (అగాపే) మీద ఆధారపడి వుంటుంది. క్రైస్తవులు తండ్రియైన దేవునిలోను యేసుక్రీస్తులోను విశ్వాసాన్ని కలిగి యున్నారు. క్రైస్తవులు తండ్రియైన దేవుణ్ని, యేసుక్రీస్తును ప్రేమిస్తున్నారు. యేసు తన ప్రసంగంలో బోధించిన ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరుల కొరకు మన విశ్వాసం మరియు ప్రేమ అనేవి నారుమడిగా ఉన్నవి. మన విశ్వాసం, ప్రేమ అభివృద్ధి చెందుతున్నప్పుడు మన ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరులు కూడా బలపరచబడతాయి. దాని ఫలితమే సంతోషం కలిగిన క్రైస్తవుడు.

మత సంబంధమైన విషయాలను సరిచేయటానికి క్రైస్తవ నాయకులు, క్రైస్తవ బోధకులు అధికారాన్ని, యుక్తిని తరచుగా ఉపయోగిస్తారు. చాలా సార్లు విభేదాలు అలానే మిగిలిపోతాయి. సాధారణంగా యేసు, మాటల పద్ధతిని ఉపయోగించాడు. ఉదాహరణకు, "కాబట్టి మీరు వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు" (మత్తయి 7:20).

అయితే దుఃఖించే వైఖరిని వృద్ధిచేసుకొన్న క్రైస్తవులు **ఓదార్పును** ఎలా పొందుతారు? మొదటిగా ఒక క్రైస్తవుని భౌతిక సమస్యలను పరిగణిద్దాం. భౌతిక సమస్యలన్నియు తన బిడ్డలకు నిజంగా సమస్యలు కాదు గాని శ్రమలుగా ఉన్నాయని దేవుడు వాటిని పరిగణిస్తున్నాడు (హెబ్రీ. 12:5-13). శ్రమలను ఎలా చూడాలో తెలియజేయడానికి రోమా పత్రికలో పౌలు యొక్క సూచనలను మనం చదవవచ్చు (రోమా 5:3-5). పరిశుద్ధాత్మ చేత నడిపించబడిన పౌలు ఆలోచన ఇలా ఉంది -శ్రమలను బట్టి మనం ఆనందిస్తాము, శ్రమ -పట్టుదలను ఓర్పును తెస్తుంది, యోగ్యమైన గుణంలో ఫలితమగుతుంది. యేసు వలె అభివృద్ధి చెందిన గుణం నిత్యత్వంలో దేవునితో పాటు ఆయన బిడ్డల వలె మనం కూడా ఉండవచ్చనే నిరీక్షణను కలుగజేస్తుంది. ఈ నిరీక్షణ ఎన్నటికిని మనలను నిరుత్సాహపరచజాలదు ఎందుకంటే దేవుని ప్రేమ మన హృదయాలలో ఉంది.

ఇప్పుడు మన ఆత్మీయ సమస్యను పరిగణిద్దాం. నిజంగా, క్రైస్తవులు క్రీస్తుయేసు నందు ఏ విధమైన ఆత్మీయ సమస్యలను కలిగియుండరు. దేవుని రాజ్యమందు ఆయన, అపరిష్కృతమైన మన సమస్యలన్నిటిని పరిష్కరించాడు. క్రీస్తు ద్వారా మన కోసం ఉన్న దేవుని ఆశీర్వాదాలన్నిటిని విశ్వాసం చేత మనం అంగీకరించి ఆయన వలె మన వ్యక్తిత్వాన్ని వృద్ధి చేసుకుంటే చాలు. దేవుని రాజ్యం యొక్క శుభవార్త (సువార్త) యే ఆత్మీయ మరియు వ్యక్తిగత సమస్యలు ఉన్న ప్రజలందరికి మనమిచ్చే జవాబు.

సంతోషం కలిగి దుఃఖించేవారంగా మనం ఉండగలం ఎందుకంటే మనం ఇతరుల సమస్యల్ని పరిగణించటం మాత్రమే కాదు, కాని యేసుక్రీస్తు నామంలో వారికి పరిష్కారాలను కూడా మనం ఇవ్వగలం. ఇతరుల కొరకు దుఃఖించే వైఖరితో ఏకీభవించగల కనికరము అనే ఉద్రేక వైఖరిని గూర్చి ఈ పాఠ్యక్రమంలో మనం చూద్దాం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. మత్తయి 5:3-12లో సంతోషం కలిగిన వ్యక్తి యొక్క వైఖరులను మనం అభ్యసించుచుండగా క్రైస్తవులుగా మన మనస్సులో ఉంచుకోవాల్సిన మూడు "విశ్వాస సంగతులు" ఏమిటి?
2. దుఃఖము అనే పదాన్ని నిర్వచించండి.
3. దుఃఖించటానికి మనకు మాదిరి ఎవరు?
4. మనం ఎవరి కోసం దుఃఖించాలి? జాబితా వ్రాయండి.
5. సంతోషం కలిగి దుఃఖించేవారుగాను అదే సమయంలో ఇతర ప్రజల సమస్యలను మోయగల వారుగాను ఉండటం క్రైస్తవులకు ఎందుకని సాధ్యం?
6. దుఃఖ వైఖరిని వృద్ధి చేయటానికి పరిగణించాల్సిన స్వాభావిక అక్కర ఏమిటి?
7. వారి పిల్లలు ఇతర ప్రజల కొరకు దుఃఖించేవారుగా ఉండకుండా కొన్ని సార్లు తల్లిదండ్రులు ఎలా కారణమవుతున్నారు?
8. మన స్వంత ఆత్మీయ బలహీనతలలోను, పాపంలోను క్రైస్తవులైన మనకు ఓదార్చబడటాన్ని కొనసాగించే సిద్ధాంతం ఏమిటి?
9. మనం గనుక సంతోషం కలిగి దుఃఖించేవారమైతే మనకు శ్రమలు ఉండవని క్రైస్తవులైన మనకు యేసు వాగ్దానం చేసాడా?
10. క్రైస్తవులు ఆత్మీయ సమస్యలను కలిగియుండరని మనం ఎందుకు చెప్పగలం?